ఇంటింటి కుటుంబ సర్వే



బాలాజీనగర్‌లో ఇంటింటి కుటుంబ సర్వేను డీసీ వంశీకృష్ణతో కలిసి పరిశీలిస్తున్న జడ్సీ అపూర్వ్ చౌహాన్

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఇంటింటి కుటుంబ సర్వే శనివారం ప్రారంభమైంది. బాలాజీనగర్‌లో డీసీ వంశీకృష్ణతో కలిసి జడ్సీ అపూర్వ్ చౌహాన్ పరిశీలించారు. ఎన్యుమరేటర్లు సేకరిస్తున్న వివరాలు ఎలా ఉన్నాయి.. ప్రజలకు ఏమైనా సందేహాలు తలెత్తుతున్నాయా... అనే కోణంలో జడ్సీ పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు పూర్తి వివరాలు తెలియజేస్తే మీకే మంచిదని ప్రజలకు జడ్సీ వివరించారు. ప్రజలకు ఏమైనా ఇబ్బంది ఉన్నా సిబ్బందికి అర్థం కాకున్నా వెంటనే సూపర్‌వైజర్లు అక్కడకు వెళ్లి వారి సందేహాలను నివృత్తిచేసి, సమగ్ర కుటుంబ సర్వే సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని డీసీకి సూచించారు.



ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా శనివారం కేపీహెచ్‌బీ తొమ్మిదోఫేజ్‌లోని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు ఇంటికి సిబ్బంది వచ్చి స్టిక్కర్ అంటించారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేయకుండా వారికి ఉన్న సందేహాలను నివృత్తిచేస్తూ సమాచారం సేకరించాలని సూచించారు.

- కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి)

ఓటరు నమోదుకు ప్రత్యేక క్యాంపులు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఓటరు నమోదుకు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేశారు. బీఎల్‌వోలు అన్నీ ప్రాంతాల్లో ఈనెల 9, 10వ తేదీల్లో కొత్త ఓటర్ల నమోదు, మార్పుచేర్పుల కోసం అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని డీసీ వంశీకృష్ణ సూచించారు. ఓటరు నమోదు ప్రక్రియ సజావుగా సాగాలని, సమయ వేళలను పాటిస్తూ సేవలు అందించాలని బీఎల్‌వోలకు సూచించారు. ఆదివారం ఉదయం నుంచి సాయత్రం వరకు ప్రత్యేక క్యాంపులో ఉండి, ఎక్కువ మందికి సేవలందించాలన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు



సభ్యత్వ నమోదు కార్యక్రమంలో నాయకులు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా తెలుగుదేశం పార్టీ పనిచేస్తోందని ఆ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ అడహక్ కమిటీ సభ్యురాలు ఉప్పల పద్మా చౌదరి అన్నారు. శనివారం రమ్యగ్రౌండ్‌లో కేపీహెచ్‌బీ డివిజన్ ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వ నమోదును పద్మాచౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పార్టీపై అభిమానం ఉన్న ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలని, టీడీపీ కుటుంబంలో సభ్యులుగా చేరేందుకు ఇదొక అవకాశంగా భావించాలన్నారు. సభ్యత్వం తీసుకున్న వారికి రూ. 5 లక్షల ప్రమాద బీమా, స్వయం ఉపాధి, అవసరమైన వారికి ఆర్థిక చేయూత ఇస్తుందన్నారు. తొలిరోజు 100మంది సభ్యత్వాలు తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఆదివారం కూడా రమ్యగ్రౌండ్ వద్ద ఉదయం 8 నుంచి రాత్రి 8గంటల వరకు సభ్యత్వ నమోదు ప్రక్రియ కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో షేక్ సత్తార్, అట్లూరి దీపక్, వాసిరెడ్డి లక్ష్మీనారాయణ, శివసత్యనారాయణ, జాస్తి రమాదేవి, చిరుమామిళ్ల ఉమా, సుబ్బారావు, కొల్లూరి శ్రీనివాస్, కాకర్ల గోపీకృష్ణ, ముప్పాళ్ల సాంబశివరావు, కంఠమనేని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్లూ విద్యార్థికి రాయప్రోల్ శ్రీనివాస్ అవార్డు



అజయ్‌కుమార్

హైదరాబాద్ సిటీ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): దేశంలో సృజనాత్మక ఆంగ్ల రచనల అవార్డుగా గుర్తింపు పొందిన రాయప్రోల్ శ్రీనివాస్ కవితా బహుమతి(అవార్డు)కి నగరంలోని ఇఫ్లూ పూర్వ విద్యార్థి అజయ్‌కుమార్ ఎంపికయ్యారు. మొత్తం 60 మంది రచయితలు ఈ అవార్డుకు పోటీలో నిలవగా, 23ఏళ్ల అజయ్‌కుమార్‌ను విజేతగా జ్యూరీ ప్రకటించింది. 20నుంచి 40ఏళ్లలోపు వయసున్న కవులు ఆంగ్లంలో రాసిన కవిత్వంలో నైపుణ్యాన్ని గుర్తించే ఉద్దేశ్యంతో.. నగరానికి చెందిన రాయప్రోల్ శ్రీనివాస్ లిటరరీ ట్రస్ట్ ఈ అవార్డును ప్రతియేటా అందిస్తోంది. ఈ అవార్డుకు రచయితల ఎంపిక ప్రక్రియను హైదరాబాద్ విశ్వవిద్యాలయంలోని ఆంగ్ల విభాగం నిర్వహిస్తోంది. ఈ అవార్డు ద్వారా అజయ్‌కుమార్‌కు రూ.15వేల నగదు, ప్రశంసా పత్రాన్ని త్వరలో జరగనున్న హైదరాబాద్ లిటరరీ ఫెస్టివల్‌లో అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

చట్టాలపై అవగాహన.. టెక్నాలజీ నిపుణులకు మేలు

- ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి

హైదరాబాద్ సిటీ, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): సాంకేతిక నిపుణులకు చట్టాలపై అవగాహన ఎంతో ఉపయోగపడుతుందని ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి అన్నారు. జేఎన్‌టీయూలో 3 రోజుల పాటు నిర్వహించిన 'ఇండస్ట్రీ ఇంజనీరింగ్ అండ్ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్ సదస్సు ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. టెక్నాలజీ సహకారంతో ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్‌ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. టెక్నాలజీకి సంబంధించి ప్రపంచ వేదికపై భారతదేశం బలమైన స్థానంలో నిలిచిందని, యువత సముద్ర పరిశోధన నుంచి అంతరిక్ష పరిశోధన వరకు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ తరహా సదస్సులు విద్యార్థుల అభివృద్ధికి విలువైన అవకాశాలు కల్పిస్తాయన్నారు. వివిధ ఇంజనీరింగ్ విభాగాల్లో విశేష కృషిచేసిన ఆచార్యులకు పురస్కారాలు అందజేశారు. వర్సిటీ రెక్టార్ విజయకుమార్ రెడ్డికి డిస్టింగ్విష్ రీసెర్చర్ అవార్డును, డిజైన్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్‌లో ప్రత్యేక పరిశోధనకు డాక్టర్ సురేశ్‌కుమార్‌కు అవార్డును ప్రదానం చేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకుముందు ఉన్నత విద్యామండలి చైర్మన్ హోదాలో తొలిసారి జేఎన్‌టీయూకు వచ్చిన బాలకిష్టారెడ్డికి యూనివర్సిటీ రెక్టార్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం యూనివర్సిటీ డైరెక్టర్లతో సమావేశమైన చైర్మన్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ... విశ్వవిద్యాలయాల అభివృద్ధికి ఉన్నత విద్యామండలి నుంచి సహకారం అందజేస్తామన్నారు.

హైటెన్షన్ రోడ్డుకు మోక్షం ఎప్పుడు?

అధికారుల నిర్లక్ష్యం కారణంగా మాధవరం కాలనీలో రోడ్డు నిర్మాణానికి మోక్షం లభించడం లేదు. ఈ రోడ్డు పూర్తి చేస్తే లక్షలాది మంది ప్రజల రాకపోకలకు సులువుగా ఉంటుంది. రోడ్డు పనులు త్వరగా చేపట్టాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

- మాధవరం కాలనీలో మధ్యలోనే నిలిపివేసిన నిర్మాణం
- నిరుపయోగంగా రోడ్డు
- నెలలు గడుస్తున్నా పట్టించుకోని అధికారులు
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు



నిర్మించకుండా వదిలేసిన రోడ్డు

హైదర్‌నగర్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి సర్కిల్ పరిధి వివేకానందగర్‌లోని మాధవరం కాలనీ వడ్డేపల్లి ఎన్‌క్లేవ్ ముందున్న హైటెన్షన్ రహదారి నిర్మాణం పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యి అన్నట్లుగా మారింది. వడ్డేపల్లి ఎన్‌క్లేవ్ ముందు నుంచి మాధవరం కాలనీ వైపు వెళ్లేందుకు మార్గం పూర్తిచేయడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుమారు 100 మీటర్ల మేర రోడ్డు నిర్మాణం పూర్తి చేయకుండా వదిలేయడంతో కూకట్‌పల్లి వైపు నుంచి మాధవరం కాలనీ ఆల్విన్‌కాలనీ, జగద్గిరిగుట్ట, జీడిమెట్ల ప్రాంతలకు వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బంది పడాల్సివస్తోంది. ఈ దారి నిర్మాణం జరగకపోవడంతో కూకట్‌పల్లి గ్రామం నుంచి ఆల్విన్‌కాలనీకి వెళ్లాల్సిన ప్రయాణికులు రెండు, మూడు కాలనీల నుంచి ప్రయాణించి మాధవరం కాలనీ మీదుగా వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.

ఏడాదిన్నర క్రితం శంకుస్థాపన

ఏడాదిన్నర క్రితం హడావిడిగా నాయకులు, అధికారులు హైటెన్షన్ రహదారి, కల్వర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఆరు నెలల తర్వాత కల్వర్టు నిర్మాణం ప్రారంభించి పూర్తి చేశారు. కానీ రోడ్డుకు లింకు కలపడం పట్ల నిర్లక్ష్యం వహించారు. దీంతో ఆరు నెలల నుంచి రోడ్డు పనులు నిలిచిపోయాయి. నిర్మాణం పూర్తయితే రెండు వైపులా కాలనీల ప్రజలు, ప్రయాణికులు రాకపోకలు సాగించడానికి సులువుగా ఉంటుంది. కల్వర్టుపై రాకపోకలు లేకపోవడంతో దానిపై ఆకతాయిలు నిత్యం మద్యం తాగుతూ స్థానికులకు ఇబ్బందులు కలిగిస్తున్నారు.

తగ్గనున్న ట్రాఫిక్ సమస్య

వడ్డేపల్లి ఎన్‌క్లేవ్ ముందు నుంచి మాధవరం కాలనీ మీదుగా హైటెన్షన్ లైన్ దారి నిర్మాణం పూర్తయితే సగానికి సగం ట్రాఫిక్ సమస్య పరిష్కారం అవుతుంది. కూకట్‌పల్లి జాతీయ రహదారి నుంచి కుత్బుల్లాపూర్ ప్రాంతానికి వెళ్లాల్సిన ప్రయాణికులు జగద్గిరిగుట్ట, ఆల్విన్‌కాలనీ, జీడిమెట్ల ప్రాంతాలకు ఈ దారి నుంచే ప్రయాణిస్తారు. ప్రస్తుతం కాలనీల లోపల నుంచి చిన్నచిన్న రోడ్లలో ప్రయాణించే వారు. ఈ మార్గం పూర్తయితే సునాయాసంగా ప్రధాన రహదారుల్లోకి చేరుకుంటారు. దీంతో గంటల తరబడి ట్రాఫిక్ సమస్య నుంచి ప్రజలకు విముక్తి కలుగుతుంది. సుమారు అరగంట పైగా ట్రాఫిక్‌లో వేచిఉండాల్సిన వాహనదారులకు పది నిమిషాల్లోనే జగద్గిరిగుట్ట దారి నుంచి కూకట్‌పల్లికి చేరుకుంటారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రోడ్డు పనులు పూర్తి చేయాలని సమీప కాలనీల వాసులు, వాహనదారులు కోరుతున్నారు.

అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇబ్బందులు

రోడ్డు నిర్మాణంలో అధికారుల నిర్లక్ష్యంవల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. హైటెన్షన్ లైన్‌లో రోడ్డు నిర్మాణం పూర్తయి నెలలు గడుస్తున్నా ఒకచోట 100మీటర్ల మేర నిర్మాణం పూర్తికాక రాకపోలు సాగడం లేదు. రోడ్డు నిర్మాణం ఎందకు పూర్తి చేయలేదో అర్థం కావడం లేదు. ఇంజనీరింగ్ అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం పూర్తిచేయాలి.

- ఆకుల వీరస్వామి, మాధవరం కాలనీ అధ్యక్షుడు

త్వరలో రోడ్డు నిర్మాణం

రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశాం. నిధులు మంజూరు కాగానే తక్షణం నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తాం.

- గోవర్ధన్‌గౌడ్, డీఈ కూకట్‌పల్లి



పెండింగ్‌లో ఉన్న రోడ్డును చూపిస్తున్న కాలనీ వాసులు,



వంతెనపై తాగి పడవేసిన మద్యం సీసాలు



కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కిలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.23, వంకాయ రూ.50, బెండకాయ రూ.45, పచ్చి మిర్చి రూ.35, బజ్జి మిర్చి రూ.60, కాకర కాయ రూ.35, బీరకాయ రూ.42, క్యాబేజీ రూ.33, బీన్స్ రూ.55, క్యారెట్ రూ.75, గోబి పువ్వు రూ.23, దొండకాయ రూ.23, చిక్కుడు కాయ రూ.65, గోరు చిక్కుడు రూ.35, బీట్ రూట్ రూ.50, క్యాప్సికం రూ.75, ఆలుగడ్డ రూ.38, కీర రూ.18, దోసకాయ రూ.35, సొరకాయ రూ.25, పొట్లకాయ రూ.23, కంద రూ.65, ఉల్లిపొరక రూ.55, ఉల్లిగడ్డ రూ.45, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-10, చామగడ్డ రూ.35, ముల్లంగి రూ.4-5, చిలగడదుంప రూ.35, గుమ్మడికాయ రూ.30, నిమ్మ కాయలు రూ.50-60, మునగ కాయలు రూ.8-10, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.220, అల్లం రూ. 160, వెల్లుల్లి రూ.380, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.80, కరివేపాకు రూ.70, పర్వల్ రూ.45, పల్లికాయ రూ. 70, లోబా రూ.45, ఆ కాకరకాయ రూ.100. పైన పేర్కొన్న ధరలు ఆదివారం ఉదయం 9.30 వరకు అందుబాటులో ఉంటాయి.

విద్యుత్ ఉండని ప్రాంతాలు

హైదర్‌నగర్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): ప్రశాంత్‌నగర్ 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా ఆదివారం ఉదయం 10.30 నుంచి 4.30గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. విజ్ఞాన్‌పూర్‌కాలనీ, ప్రశాంత్‌నగర్, సాయిబాబానగర్ కాలనీ, మైత్రినగర్‌లో విద్యుత్ ఉండదన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



సమస్యలు తెలుసుకునేందుకు పాదయాత్ర చేపట్టిన ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ శ్రీనివాసరావు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): డ్రైనేజీ, వర్షపునీటి నిల్వ సమస్యలకు త్వరలోనే పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కేపీహెచ్‌బీ వాసులకు హామీ ఇచ్చారు. కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావుతో కలిసి ఎస్ఎంఆర్, శ్రీలా అపార్ట్‌మెంట్స్, మలేషియ న్‌టౌన్‌షిప్ నార్త్ బ్లాక్ ప్రాంతాల్లో శనివారం క్షేత్ర స్థాయిలో పర్యటించారు. కాలనీల అసోసియేషన్లు, స్థానికుల ఫిర్యాదు మేరకు మేము ఇక్కడ పర్యటిస్తున్నామని, అధికారులు వెంటనే ఆయా ప్రాంతాల్లో సమస్యలకు ఉన్న అడ్డంకులను తొలగించి డ్రైన్లు నిర్మించి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. వర్షాలు పడినప్పుడు హడావిడి చేసేకంటే ముందస్తుగానే మేల్కోవాలని, డ్రైనేజీకి శాశ్వత పరిష్కారానికి నిధులు విడుదల చేయించి సమస్య పునరావృత్తం కాకుండా పనులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. పనులు జరుగుతున్న సమయంలో ఏకపక్షంగా కాకుండా ఆయా కాలనీల అసోసియేషన్ ప్రతినిధులను సమన్వయం చేసుకొని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, సాయిబాబా చౌదరి, సాయి చౌదరి, కాకర్ల సురేష్, ఆదినారాయణ, రాజేష్, అధికారులు ఎస్ఈ చిన్నారెడ్డి, ఈఈ శ్రీనివాస్, డీఈఈ శ్రీదేవి, ఏఈ సాయిప్రసాద్, జలమండలి మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి, వర్క్‌ఇన్‌స్పెక్టర్ వెంకటేష్‌గౌడ్ పాల్గొన్నారు.

చెక్కు పంపిణీ

హైదర్‌నగర్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): ఫతేనగర్‌కు చెందిన సాయితేజ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నాడు. ఈమేరకు అతడికి మంజూరైన రూ. 2లక్షల చెక్కును ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తన క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

హైదర్‌నగర్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శనివారం కూకట్‌పల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో బేగంపేట డివిజన్ కార్యకర్తలు, నాయకులు, కార్పొరేటర్ మహేశ్వరితో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా వెన్నంటి ఉంటానని, ఎవరూ భయపడవద్దని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. బేగంపేట ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్న నాలా సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధిపైన దృష్టి సారించలేదన్నారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సురేష్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి నరేష్, రాజయ్య, రఘునాథ్, ప్రవీణ్, మాణిక్యం, సునీత, సాయి, శ్రీను, బాల్‌రాజ్, జహంగీర్, జావీద్, లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి నీటి బొట్టునూ ఒడిసి పట్టాలి



నీటి పొదుపుపై అవగాహన కల్పిస్తున్న జలమండలి మేనేజర్ ఎండీ అమీరుద్దీన్

హైదర్‌నగర్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): ప్రతి ఇంట్లో నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని కూకట్‌పల్లి జలమండలి మేనేజర్ ఎండీ అమీరుద్దీన్ అన్నారు. వర్షాకాలంలో వర్షపునీటి వృథాగా పోనియ్యకుండా భూమిలోకి ఇంకేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. శనివారం జలమండలి అధికారుల సూచనల మేరకు కూకట్‌పల్లి సెక్షన్ పరిధిలోని కూకట్‌పల్లి, బాగ్ అమీర్, సుమిత్రనగర్‌తో పాటు పలు కాలనీలో భూగర్భ జలాలు పెంచే లక్ష్యంగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలి, మమత ఎడ్యుకేషనల్ సొసైటీ, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వంటి పలు స్వచ్ఛంద సంస్థల సహకారంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వర్షపు నీరు భూమిలో ఇంకేలా ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని వారు ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో ఎన్జీవో సుభాష్, జలండలి ఉద్యోగులు రవీందర్‌రెడ్డి, కుమార్, చింటూ, దుర్గేష్, పాషా పాల్గొన్నారు.

సైబర్ సెక్యూరిటీపై ఉచిత స్కాలర్‌షిప్

- 24న ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహణ



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న క్వాలిటీ థాట్ ప్రతినిధులు

హైదరాబాద్‌సిటీ, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): సాఫ్ట్‌వేర్ శిక్షణా సంస్థ క్వాలిటీ థాట్ సాఫ్ట్‌వేర్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఈనెల 24వ తేదీన సైబర్ సెక్యూరిటీపై ఉచిత స్కాలర్‌షిప్ పరీక్ష నిర్వహించనుంది. ఈ పరీక్ష భారతదేశంలోని విద్యార్థులకు ఏకకాలంలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో నిర్వహించనున్నట్లు క్వాలిటీ థాట్ సంస్థ వ్యవస్థాపకులు రమణ భూపతి తెలిపారు. శనివారం మాదాపూర్‌లోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రమణ భూపతి మాట్లాడుతూ.. సైబర్‌సెక్యూరిటీ స్కాలర్‌షిప్ టెస్ట్ విద్యార్థులకు 100 శాతం స్కాలర్‌షిప్‌లను అందుకునే అవకాశం ఉందన్నారు. విద్యార్థులకు ఆరు నెలలపాటు సైబర్‌సెక్యూరిటీలో శిక్షణ అందించనున్నట్లు ఆయన తెలిపారు. దీనిలో మూడు నెలల ఇంటర్న్‌షిప్‌నకు కూడా ఉంటుందని, ఈ శిక్షణలో నిపుణులు విద్యార్థులకు అవసరమైన సాఫ్ట్‌స్కిల్స్‌ను అభివృద్ధి చేయడంలో మార్గనిర్దేశం చేస్తారన్నారు. క్వాలిటీ థాట్ చీఫ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఆఫీసర్ రాజేంద్ర బొడ్డా మాట్లాడుతూ.. భవిష్యత్‌లో సైబర్ సెక్యూరిటీ నిపుణులను శక్తివంతం చేయడానికి ఈ కార్యక్రమం రూపొందించామన్నారు. సామర్థ్యం ఉన్న ఎవరైనా తమ కలలను సాకారం చేసుకునేందుకు ఈ పరీక్షలో పాల్గొనవచ్చన్నారు. ఆసక్తి ఉన్నవారు 7386184914కు ఫోన్ చేసి తమ పేర్లను నమోదు చేసుకోవచ్చన్నారు.

ఆక్రమణల తొలగింపు



రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణాలను తొలగిస్తున్న అధికారులు

హైదర్‌నగర్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్‌లో రోడ్డును ఆక్రమించి వీధి వ్యాపారాలు నిర్వహిస్తూ ట్రాఫిక్ ఇబ్బందులకు కారణమవుతున్న పలు దుకాణాలను శనివారం ట్రాఫిక్ పోలీసులు జీహెచ్ఎంసీ సిబ్బందితో కలిసి తొలగించారు. కేపీహెచ్‌బీ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర జానయ్య ఆదేశాల మేరకు ట్రాఫిక్, మున్సిపల్ సిబ్బంది నిజాంపేట్ రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసిన పలు దుకాణాలను తొలగించారు. రోడ్లను ఆక్రమించి ఏర్పాటు చేసిన బోర్డ్లు, సామగ్రిని ఎక్స్‌కవేటర్‌తో కూల్చివేశారు. ఆక్రమణలను తొలగించిన చోట తిరిగి వ్యాపారాలు ఏర్పాటు చేస్తే వారికి భారీ జరిమానా విధించడంతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే చర్యలు



ట్రాఫిక్‌పై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న టీటీఐ ఇన్‌స్పెక్టర్ రాంచందర్

ఓల్డుబోయినపల్లి, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాల బారిన పడకుండా చూసుకోవాలని బేగంపేట ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ఇన్‌స్పెక్టర్ రాంచందర్ సూచించారు. హైదరాబాద్ కమిషనర్ సీవీ ఆనంద్, ట్రాఫిక్ అడిషనల్ సీపీ విశ్వప్రసాద్ ఆదేశాల మేరకు శనివారం ఓల్డుబోయినపల్లి డివిజన్ పరిధిలోని హస్మత్‌పేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ట్రాఫిక్‌పై అవగాహన కల్పించారు. సీఐ మాట్లాడుతూ... ఓవర్ స్పీడ్, సిగ్నల్ జంపింగ్ సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేస్తూ ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దన్నారు. మోటార్ వెహికిల్ చట్టం ప్రకారం రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేస్తే సెక్షన్ 119/177, 184 ప్రకారం ఆరు నెలల వరకు శిక్ష పడుతుందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే శిక్ష తప్పదని ఆయన హెచ్చరించారు. హెచ్ఎం మల్లయ్య, రోటీ క్లబ్ ఇన్‌చార్జి సంజన, ధనలక్ష్మి, టీటీఎస్ సిబ్బంది కానిస్టేబుల్ అయాన్, కృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి వైజంక్షన్ అంబేద్కర్ పార్కులో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు పోలీసులకు సమాచారం అందింది. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని, పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. మృతి చెందిన వ్యక్తి వయస్సు 50 సంవత్సరాలు ఉంటుందని ఎస్సై రామకృష్ణ తెలిపారు. మృతుడికి సంబంధించిన వివరాలు తెలిస్తే కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

సుజాతకు సత్కారం



కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పిశెట్టి దినేష్‌కుమార్, గంధం రాజు ఆధ్వర్యంలో పలువురు శనివారం రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాతను కలిసి శాలువా, గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

- కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి)



- తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాతను బాలానగర్‌కు చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. మేడ్చల్ బీఆర్ఎస్ యువజన నాయకులు మొగుడంపల్లి కిరణ్‌గుప్తా, పలువురు నాయకులు ఆమెను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

- బాలానగర్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి)

కార్మిక యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నాగరాజు



జనరల్ బాడీ మీటింగ్‌లో యూనియన్ నాయకులతో నాగరాజు

బాలానగర్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): బాలానగర్‌లోని హిందుస్థాన్ ఏరోనాటికల్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) గుర్తింపు పొందిన కార్మిక యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కర్క నాగరాజు నియమితులయ్యారు. ఎన్నికల అనంతరం శనివారం హెచ్ఏడబ్ల్యూ ఆధ్వర్యంలో జరిగిన జనరల్‌బాడీ సమావేశంలో నాగరాజును వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్నారు. ఇటీవల జరిగిన కార్మిక యూ నియన్ ఎన్నికల్లో హెచ్ఏడబ్ల్యూకు మద్దతిచ్చి గెలుపునకు దోహదపడిన ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రెటరీ నాగరాజు సేవలకు గుర్తుగా నాగరాజును ఎంపిక చేసినట్లు యూనియన్ నాయకులు తెలిపారు.

సందడిగా ట్రై కమ్యూనిటీ టోర్నమెంట్



షటిల్ బ్యాడ్మింటన్ పోటీల ప్రారంభోత్సవంలో క్రీడా కారులు

కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): ట్రై కమ్యూనిటీ బ్యాడ్మింటన్ టోర్నమెంట్-2024 పోటీలు శనివారం కేపీహెచ్‌బీ ఆరో-ఫేజ్‌లోని ఇండోర్ స్టేడియంలో ప్రారంభమయ్యాయి. ఇండిస్ వన్ సిటీ, రెయిన్ ట్రీ పార్కు, లోధా మెరీడియన్ మూడు గేటెడ్ కమ్యూనిటీలు కలిపి షటిల్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించాయి. రెండు రోజులపాటు జరిగే ఈ పోటీల్లో 150 మంది క్రీడాకారులు పాల్గొంటుండగా.. సింగిల్, డబుల్స్ అండర్ 16, 40 ఏళ్ల వరకు, 40 ఏళ్ల పైబడిన వారు స్త్రీ, పురుషులు, బాల, బాలికల కోసం వేర్వేరుగా పోటీలు నిర్వహిస్తున్నారు. విజేతలకు ఆదివారం రాత్రి ట్రోఫీలను ప్రదానం చేస్తామని నిర్వాహకులు వికాస్, సతీష్, గిరిధర్ తెలిపారు.

పరిశీలన



శ్రీహరినగర్‌లో కొనసాగుతున్న సీసీరోడ్డు పనులను శనివారం బాలాజీనగర్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు పరిశీలించారు. పనుల్లో నాణ్యత పాటించాలని ఆమె అధికారులను ఆదేశించారు.

- కేపీహెచ్‌బీకాలనీ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి)



పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీని కలిసిన ప్రగతినగర్ కాలనీవాసులు

కాలనీ సమస్యలను పరిష్కరిస్తాం

పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ

హైదర్‌నగర్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి డివిజన్ ప్రగతినగర్ కాలనీవాసులు సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని కలిశారు. ఈ మేరకు శనివారం వివేకానందనగర్‌లోని కార్యాలయంలో ఆయనను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు అసంపూర్తిగా మిగిలిపోయిన డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పరచాలని, యూజీడీ పైపులైను వేయాలని, వీధిదీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. గాంధీ మాట్లాడుతూ త్వరలోనే ప్రగతినగర్ కాలనీలో పర్యటిస్తామని, స్థానికంగా ఉన్న సమస్యలు పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రగతినగర్ వాసులు తిరుపతిరావు, విజయ్‌కుమార్, ప్రేమ్‌కుమార్,రాము, ముత్తయ్య, ప్రభాకర్, మోహన్, సారయ్య, వినోద్, కాలనీ వాసులు పాల్గొన్నారు

జైభారత్‌నగర్ సమస్యల పరిష్కారానికి కృషి



జైభారత్‌నగర్‌లో అధికారులు, స్థానికులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

హైదర్‌నగర్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని జైభారత్‌నగర్‌లో నెలకొన్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై కార్పొరేటర్ శనివారం అధికారులతో చర్చించారు. ఈ మేరకు కాలనీలో పర్యటించి సమస్యలను పరిశీలించిన అనంతరం అధికారులు, స్థానికులతో ఆయన మాట్లాడారు. కాలనీలో పెండింగ్ పనులు పూర్తిచేయడంతో పాటు ప్రాధాన్యం క్రమంలో సమస్యలను పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో అధికారులు ఏఈ రాజీవ్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ మహదేవ్, కాలనీవాసులు కుమారస్వామి, మహేష్, ప్రభాకర్‌రావు, సాంబశివరావు, సురేష్, వెంకటేష్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహాపడి పూజ

చందానగర్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): చందానగర్ కేపీఎస్ఆర్ఎన్‌క్లేవ్‌లోని అయ్యప్పస్వామి ఆలయంలో ఘనంగా ప్రసాద్‌గురుస్వామి ఆధ్వర్యంలో పడిపూజ నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి అయ్యప్పమాల ధారణ భక్తులు పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ఆలపించిన అయ్యప్ప గీతాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా స్వాములకు భిక్షను ఏర్పాటు చేశారు.



వీల్‌చైర్లు పంపిణీచేస్తున్న జగదీశ్వర్‌గౌడ్, వజ్రేష్‌యాదవ్

శ్రీకృష్ణయూత్ ఆధ్వర్యంలో వీల్‌చైర్ల పంపిణీ

మియాపూర్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): శ్రీకృష్ణయూత్ ఆధ్వర్యంలో మేడ్చల్ అన్నోజిగూడ పోచారం గ్రామంలో శనివారం దివ్యాంగులకు ఉచిత వీల్‌చైర్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి శ్రీకృష్ణయూత్ వ్యవస్థాపకులు, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్‌గౌడ్, మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి వజ్రేష్‌యాదవ్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దివ్యాంగులకు వీల్‌చైర్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడమే తమ అంతిక లక్ష్యమని, శ్రీకృష్ణయూత్ సభ్యులు మరిన్ని సేవా కార్యక్రమాల్లో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రీకృష్ణయూత్ సభ్యులు పాల్గొన్నారు.

ధర్మపురి క్షేత్రంలో హరికథా గానం

మియాపూర్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ దీప్తిశ్రీనగర్ ధర్మపురి క్షేత్రంలో శనివారం సాయంత్రం ప్లాన్‌జేరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు శంకర్‌నారాయణ, రాజ్యలక్ష్మి సౌజన్యంతో ప్రముఖ భాగవతారిని సప్పభారతి పార్వతి కల్యాణం హరికథా గానం కార్యక్రమం నిర్వహించారు. ఈ గానంకు వయోలిన్ ముదపాక ఈశ్వరమ్మ, మృదంగం నాగేందర్ అందించారు. పరిసర కాలనీల నుంచి భక్తులు తరలివచ్చారు.


ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి

హైదర్‌నగర్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): టీ తాగేందుకు వెళ్తున్న ఓ వ్యక్తిని ద్విచక్ర వాహనం ఢీ కొనడంతో తీవ్రగాయాలపాలై అక్కడికక్కడే మృతిచెందాడు. కేపీహెచ్‌బీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కేపీహెచ్‌బీ 4వ ఫేజ్‌లో నివసించే నరసింహ మూర్తి(60) ప్రతి రోజూ టీ తాగేందుకు 7వ ఫేజ్‌లోని టీస్టాల్‌కు వెళ్తాడు. రోజుమాదిరిగానే శనివారం ఉదయం 5.30 గంటలకు టీ తాగేందుకు వెళ్తూ రోడ్ దాటుతున్నాడు. కేపీహెచ్‌బీ నుంచి మాదాపూర్ వైపు సురేందర్ తన బుల్లెట్ వాహనంపై వస్తూ నరసింహమూర్తిని ఢీ కొట్టాడు. కిందపడిపోయిన నరసింహమూర్తి తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుని కుమారుడు నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లింగ తెలిపారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

రాయదుర్గం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన సంఘటన రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాయదుర్గంలోని మల్కంచెరువు కోనేరులో ఓ వ్యక్తి చనిపోయి ఉన్నాడని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహన్ని పరిశీలించారు. అతని వయస్సు సుమారు 35-40సంత్సరాలు ఉంటుందని, పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వైభవంగా వెంకటేశ్వర స్వామి కల్యాణం



వెంకటేశ్వరస్వామికి కల్యాణం నిర్వహిస్తున్న పండితులు

చందానగర్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): చందానగర్ శిల్పాఎన్‌క్లేవ్ లక్ష్మీగణపతి ఆలయంలో లక్ష దిపోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం వెంకటేశ్వర స్వామి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం లక్ష్మీగణపతి, పద్మావతి అలివేల మంగ శ్రీనివాస ఉత్సవ మూర్తులకు పంచామృతాభిషేకాలు, అర్చనలు చేశారు. సాయంత్రం శ్రీనివాసుడికి ఘనంగా కల్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ యావీ.రమణమూర్తి, పండితులు తదితరులు ఉన్నారు.

సర్వే సిబ్బందికి ఇక్కట్లు

ఇంటింటి కులగణనకు సహకరించని ప్రజలు

గచ్చిబౌలి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): జీహెచ్ఎంసీ వెస్ట్‌జోన్ పరిధిలో ఇంటింటి కులగణనకు ప్రజలు సహకరించడం లేదని తెలిసింది. నాలుగు రోజులుగా వెస్ట్‌జోన్ పరిధిలోని అన్ని సర్కిళ్లలో ఇంటింటికి స్టిక్కరింగ్ వేసే కార్యక్రమం జరిగింది. శనివారం మధ్యాహ్నం వరకు ఇళ్లకు సిబ్బంది స్టిక్కర్లు వేశారు. మధ్యాహ్నం భోజనం విరామం తర్వాత సర్వే చేసేందుకు సిబ్బంది వెళ్లగా కొంతమంది కులం ఎందుకు చెప్పాలి? ఆధార్ నెంబర్, ఆదాయం ఎందుకు? అని సిబ్బందిని ముప్పుతిప్పలు పెడుతున్నట్లు తెలిసింది. ఈ సమస్య శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని డోయిన్స్‌కాలనీ, కొండాపూర్ డివిజన్ పరిధిలోని అంజయ్యనగర్, సిద్ధిఖ్‌నగర్ ప్రాంతాల్లో ఎదురైనట్లు సిబ్బంది తెలిపారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు స్టిక్కర్లు అంటించిన అధికారులు, అనంతరం డోయిన్స్‌కాలనీలో సర్వేకు వెళ్లారు. దీంతో ఇంటి యజమానులు సర్వేకు సహకరించలేదు. ఎన్నో విధాలుగా సిబ్బంది నచ్చచెప్పినా వారు ముందుకు రాకపోవడంతో ఉపకమిషనర్ ముకుందరెడ్డికి సిబ్బంది సమాచారం ఇచ్చారు. దీంతో కాలనీ సంక్షేమసంఘం ప్రతినిధులతో మాట్లాడి వారికి నచ్చచెప్పారు. ప్రభుత్వం చెప్పడంతోనే తాము సర్వే చేస్తున్నామని, కులం తప్పకుండా చెప్పాలని, బ్యాంకు, ఆధార్ ఇవ్వకపోయినా పర్వాలేదని చెప్పడంతో సాయంత్రం సర్వేకు కాలనీవాసులు అంగీకరించారు. దీంతో సిబ్బంది సర్వే ప్రారంభించారు. ఇలాంటి పరిస్థితిని కొండాపూర్ డివిజన్‌లోని అంజయ్యనగర్, సిద్దిఖ్‌నగర్‌లో కూడా సిబ్బంది ఎదుర్కొన్నారు. కాలనీ, అపార్ట్‌మెంట్‌ల సంక్షేమసంఘాల అనుమతి తీసుకుని ఇళ్లకు స్టిక్కర్లు అంటించామని కానీ సర్వేకు సహకరించడంతో పై వారు ఆవేదన వ్యక్తం చేశారు.



ఇళ్లకు స్టిక్కర్లు అంటిస్తున్న ఎన్యూమరేటర్లు

సర్వేకు అందరూ సహకరించాలి: జోనల్ కమిషనర్

ఇంటింటి కులగణన కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించాలి. జనాభా లెక్కింపు, కులగణనన, కుటుంబ ఆర్థిక వివరాలు తెలుసుకోవడమే తమ ఉద్దేశం. తాము సేకరించిన వివరాలు గోప్యంగా ఉంటాయి. ప్రజలు సహకరిస్తేనే కార్యక్రమం విజయవంతం అవుతుంది. తాము పలు కాలనీల్లో సంక్షేమసంఘాల సభ్యులతో సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాం. చాలా మంది సహకరిస్తామని తెలిపారు. ఆదివారం ఉద్యోగులు అంతా ఇళ్లలోనే ఉంటారని, తమ సిబ్బందికి సహకరించాలి.

వెస్ట్‌జోన్ పరిధిలో 97.09% స్టిక్కరింగ్ పూర్తి

గచ్చిబౌలి: జీహెచ్ఎంసీ వెస్ట్‌జోన్ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న కులగణన, ఇంటింటి సర్వేకు ముందు ఆయా సర్కిళ్లలో ఇళ్లకు స్టిక్కర్లు అంటించే కార్యక్రమం 97.09 శాతం పూర్తిచేశామని జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి తెలిపారు. వెస్ట్‌జోన్ పరిధిలోని యూసుఫ్‌గూడ, చందానగర్, శేరిలింగంపల్లి, పటాన్‌చెరు నాలుగు సర్కిళ్లలో మొత్తం 3,74,112 కటుంబాలు ఉన్నాయని అధికారులు అంచనాకు వచ్చారు. అందులో భాగంగా యూసుఫ్‌గూడ సర్కిళ్లలో 82,855 ఇళ్లకు స్టిక్కరింగ్ వేశారు. శేరిలింగంపల్లి సర్కిల్‌లో 1,24,880 ఇళ్లకు, చందానగర్ సర్కిల్‌లో 1,06,638 ఇళ్లకు, పటాన్‌చెరు సర్కిల్‌లో 48,765 ఇళ్లకు స్టిక్కరింగ్ వేయడం జరిగిందని జెడ్సీ ఉపేందర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం స్టిక్కరింగ్ పూర్తిచేసి సర్వే ప్రారంభిస్తామని, ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో సర్వే ప్రారంభించామన్నారు. సిబ్బందికి ప్రజలు సహకరించి వివరాలు చెప్పాలన్నారు.

చందానగర్‌లో

చందానగర్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): చందానగర్ సర్కిల్‌లో ఇంటింటి సమగ్ర సర్వే శనివారం ప్రారంభమైంది. సుమారుగా 500 కుటుంబాల సర్వే చేశారు. చందానగర్ మున్సిపల్ కల్యాణ మండపంలో ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి సర్వే నిర్వహించే ఎనిమరేటర్లకు, సూపర్‌వైజర్లకు లఘు శిక్షణ ఇచ్చారు. అనంతరం 820మందికి సర్వేకిట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి తప్పులు, పొరపాట్లు జరగకుండా సర్వేను నిబద్ధతగా చేయాలని సూచించారు. తప్పులు జరిగితే సంబంధిత ఇనిమరేటర్లు, సూపర్‌వైజర్లు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.



చందానగర్ శాంతినగర్‌లో సర్వేను పరిశీలిస్తున్న ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి

లక్ష ఇళ్లకు స్టిక్కర్లు

చందానగర్ సర్కిల్ పరిధిలోని మాదాపూర్, చందానగర్ డివిజన్లలో మూడు రోజుల నుంచి ఆయా కాలనీల్లో ఎన్యూమరేట్లకు కేటాయించిన ఇంటింటికీ వెళ్లి సుమారుగా లక్ష స్టిక్కర్లను అతికించారు. 96.72శాతం స్టిక్కర్లు అంటించారు. మిగత ఇళ్లలో డోర్‌లాక్, విదేశాల్లో ఉన్న వారి సమాచారం లేకపోవడంతో అతికించలేదని డీసీ తెలిపారు. వారి సమాచారం తెలుసుకుని వందశాతం సర్వే పూర్తిచేస్తామన్నారు. శనివారం సర్కిల్ పరిధిలోని అన్ని కాలనీల్లో నోడల్ బృందం సర్వేతీరును పరిశీలించడమే కాకుండా ఎన్యూమరేటర్లకు, సూపర్‌వైజర్లకు కలిగిన అపోహలను కూడా నివృత్తి చేశారు.

సమగ్రకులగణనకు సహకరించాలి

రాయదుర్గం: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర కులగణనకు ప్రజలు సహకరించాలని గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి అన్నారు. శనివారం గచ్చిబౌలి గోపన్‌పల్లిలో జరిగిన కులగణన కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి ఆయన పాల్గొని, మాట్లాడారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అధికారులకు సహకరించాలని సూచించారు. ఎటువంటి తప్పులూ లేకుండా అధికారులు, సిబ్బంది చూడాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ ప్రేమ్‌కుమార్, టాక్స్ ఇన్‌స్పెక్టర్ మురళీకృష్ణ, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ సెక్యూరిటీపై ఉచిత స్కాలర్‌షిప్

24న ఆఫ్‌లైన్, ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహణ

హైదరాబాద్‌సిటీ,, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): సాఫ్ట్‌వేర్ శిక్షణ సంస్థ క్వాలిటీ థాట్ సాఫ్ట్‌వేర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ ఈనెల 24వ తేదీన సైబర్ సెక్యూరిటీపై ఉచిత స్కాలర్‌షిప్ పరీక్షను నిర్వహించనుంది. ఈ పరీక్ష భారతదేశంలోని విద్యార్థులకు ఏకకాలంలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మేరకు మాదాపూర్‌లోని సంస్థ కార్యాలయంలో శనివారం ఓ సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో క్వాలిటీ థాట్ సంస్థ వ్యవస్థాపకులు రమణ భూపతి మాట్లాడుతూ సైబర్ సెక్యూరిటీ స్కాలర్‌షిప్ టెస్ట్ విద్యార్థులకు 100% వరకూ స్కాలర్‌షిప్‌లను అందుకునే అవకాశం అందిస్తుంది. విద్యార్థులకు ఆరు నెలలపాటు సైబర్ సెక్యూరిటీలో శిక్షణ అందించనున్నామన్నారు. దీనిలో మూడు నెలల ఇంటర్న్‌షిప్‌కూ కూడా ఉంటుంది. ఈ శిక్షణలో నిపుణులు విద్యార్థులకు అవసరమైన సాఫ్ట్‌స్కిల్స్‌ను అభివృద్ధి చేయడంలో మార్గనిర్దేశం చేస్తారన్నారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న క్వాలిటీ థాట్ ప్రతినిధులు

క్వాలిటీథాట్ చీఫ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఆఫీసర్ రాజేంద్ర బొడ్డా మాట్లాడుతూ భవిష్యత్‌లో సైబర్‌సెక్యూరిటీ నిపుణులను శక్తివంతం చేయడానికి ఈ కార్యక్రమం రూపొందించామన్నారు. సామర్థ్యం ఉన్న ఎవరైనా తమ కలలను సాకారం చేసుకునేందుకు ఈ పరీక్షలో పాల్గొనవచ్చన్నారు. ఆసక్తి కలిగిన వ్యక్తులు 7386184914కు కాల్ చేయడం ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవచ్చన్నారు.

చట్టాలపై అవగాహన.. టెక్నాలజీ నిపుణులకు మేలు

ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి

హైదరాబాద్ సిటీ, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): సాంకేతిక నిపుణులకు చట్టాలపై అవగాహన ఎంతో ఉపయోగపడుతుందని ఉన్నతవిద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి అన్నారు. జేఎన్‌టీయూలో 3 రోజుల పాటు నిర్వహించిన 'ఇండస్ట్రీ ఇంజినీరింగ్ అండ్ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్ సదస్సు ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. టెక్నాలజీ సహకారంతో ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్‌ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. టెక్నాలజీకి సంబంధించి ప్రపంచ వేదికపై భారతదేశం బలమైన స్థానంలో నిలిచిందని, యువత సముద్రపరిశోధన నుంచి అంతరిక్షపరిశోధన వరకు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ తరహా సదస్సులు విద్యార్థుల అభివృద్ధికి విలువైన అవకాశాలు కల్పిస్తాయన్నారు. వివిధ ఇంజనీరింగ్ విభాగాల్లో విశేష కృషిచేసిన ఆచార్యులకు పురస్కారాలు అందజేశారు. అంతకు ముందు ఉన్నత విద్యామండలి చైర్మన్ హోదాలో తొలిసారి జేఎన్‌టీయూకు వచ్చిన బాలకిష్టారెడ్డికి యూనివర్సిటీ రెక్టార్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు సాదరంగా స్వాగతం పలికారు. ఆపై యూనివర్సిటీ డైరెక్టర్లతో సమావేశమైన చైర్మన్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ... విశ్వవిద్యాలయాల అభివృద్ధికి ఉన్నత విద్యామండలి నుంచి అవసరమైన సహకారాన్ని సంపూర్ణంగా అందజేస్తామన్నారు.

డిజైన్ టెక్నాలజీ రంగంలో సృజనాత్మకతకు ప్రోత్సాహం



పోస్టరు ఆవిష్కరిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

రాయదుర్గం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): డిజైన్ టెక్నాలజీ రంగంలో సృజనాత్మకతను, సహకారవృద్ధిని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. శనివారం గచ్చిబౌలిలోని టీ-హబ్‌లో ద 8 మాట్రిక్స్ డిజైన్ కాన్‌క్లేవ్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సృజనాత్మకత, ఆవిష్కరణలకు కేంద్రంగా హైదరాబాద్ ఖ్యాతిని మరింత బలోపేతం చేయడం, పరిశ్రమలవృద్ధికి కొత్త అవకాశాలను పెంపొందించడం ఈ సదస్సు లక్ష్యమన్నారు. శనివారం జరిగిన వర్క్‌షాపులో డిజైన్ విద్యార్థులు ఇండస్ట్రీ నిపుణులు, మెంటార్లతో సహా 250మందికి పైగా పాల్గొన్నారు. అనంతరం ద 8 మాట్రిక్స్ డిజైన్ కాన్‌క్లేవ్ అధికార ప్రతినిధి రాజ్ సావంకర్ మాట్లాడుతూ నవంబరు 20వ తేదీన ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ ప్రాంగణమైన టీహబ్‌లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్థవంతమైన చర్చలు, సహకారానికి మా ఈ సదస్సు ఒక ఉత్ప్రేరకంగా పనిచేస్తుందన్నారు.

మెడికల్ ప్రొఫెషన్ చాలా సున్నితమైనది

ఐఎంఏ తెలంగాణ 8వ వార్షిక స్టేట్ మెడికల్ కాన్ఫరెన్స్‌లో ఏఐజీ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ డి.నాగేశ్వర్‌రెడ్డి

రాయదుర్గం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మెడికల్ ప్రొఫెషన్ ఇతర రంగాల లాగా కాకుండా చాలా సున్నితమైనదని ఈ రగంలో ప్రస్తుతం వైద్యులు అనేక చాలెంజ్‌లను ఎదుర్కొంటున్నారని ఏఐజీ ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ డి.నాగేశ్వర్‌రెడ్డి అన్నారు. గచ్చిబౌలిలోని ఏఐజీ హాస్పిటల్‌లో ఇండియన్ మెడికల్ కౌన్సిల్ (ఐఎంఏ) తెలంగాణ 8వ స్టేట్ మెడికల్ కాన్ఫరెన్స్ శనివారం నిర్వహించారు. ఐఎంఏ నార్త్ బ్రాంచ్, ఐఎంఏ ఏఐజీ చాప్టర్ సంయుక్తాధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఐఎంఏ తెలుగు రాష్ట్రాల్లో ప్రభావవంతమైన కృషి చేస్తోందన్నారు. డాక్టర్ ద్వారకనాథ్‌రెడ్డి టీమ్ ఐఎంఏ ఆధ్వర్యంలో మెరుగైన సేవలను అందిస్తుందని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది డిసెంబర్‌లో మాదాపూర్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించనున్న జాతీయ సదస్సును విజయవంతం చేయడానికి నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ దిలీప్ భానుషాలీ ఆధ్వర్యంలో కొత్త టీమ్ కృషి అభినందనీయమన్నారు. ఏఐజీ ఆడిటోరియం వేదిక కావడం ఆనందంగా ఉందన్నారు. సైంటిఫిక్ క్వాలిటీ మీటింగ్‌లో నోబెల్ ప్రైజ విన్నర్ ప్రొఫెసర్ బ్యారీ మార్షల్ లాంటి గొప్ప స్పీకర్లు, ప్రొఫెసర్ సుల్తాన్ ఖురూ, డాక్టర్లు వ్యక్తులు పాల్గొని అనేక ప్రశ్నలకు సమాధానాలను కనుగొనటం జరిగిందన్నారు. డాక్టర్ దిలీప్ భానుషాలీ, నేషనల్ ప్రెసిడెంట్ ఎలెక్ట్ మాట్లాడుతూ కోర్టు కేసులు వైద్యులకు పెద్ద సమస్యగా మారాయన్నారు. డాక్టర్ కాళీప్రసాద్ రావు మాట్లాడుతూ ఐఎంఏ ప్రపంచలోనే అతిపెద్ద ఎన్‌జీఓ అన్నారు. ప్రైవేటు ఆసుపత్రులపైన ప్రజల్లో ఒక నెగెటివిటీ చూపిస్తున్నారు అని అన్నారు. జైజవాన్, జై కిసాన్ అనే నినాదంతో పాటు ఇప్పుడు జై డాక్టర్ అంటున్నారు అన్నారు. కార్యక్రమంలో ద్వారకానాథ్‌రెడ్డి, అనురాధ సెక్రెటరీ ఐఎంఏ సైంటిఫిక్ సెషన్, పలు విభాగా నిపుణులు, డాక్టర్ స్వర్ణలత ప్రముఖ ద్వారకనాథ్ రెడ్డి, డి.నాగేశ్వర్‌రెడ్డి ప్రతాప్‌రెడ్డి, డాక్టర్ సి.డాక్టర్ ప్రెసిడెంట్ తెలంగాణ కాళీప్రసాద్‌రావు, పలువురు వైద్యులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో ఏఐజీ ఆస్పత్రి చైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి, డాక్టర్ ద్వారకనాథ్‌రెడ్డి

కనులపండువగా భూసమేత వెంకటేశ్వరస్వామి కల్యాణం

గోవింద నామస్మరణలతో మార్మోగిన ప్రాంగణం

భెల్‌కాలనీ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మేళతాళాలు.. మంగళవాయిద్యాలు..వేదపండితుల మంత్రోచ్చారణలు..గోవిందనామస్మరణల నడుమ భూ సమేత వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. కార్తీకమాసం, శ్రవణం నక్షత్రం సందర్భంగా శనివారం శ్రీనివాసుని ఆలయాల్లో విశేషపూజలు, కల్యాణ మహోత్సవాలను నిర్వహించారు. బీహెచ్ఈఎల్ ఎల్ఐజీ కాలనీలో గల శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో జరిగిన ఈ మహోత్సవాన్ని తిలకించేందుకు వేలాదిమంది భక్తులు తరలివచ్చారు. గోవింద నామస్మరణలతో మండపప్రాంగణం మార్మోగింది. భెల్‌టౌన్‌షిప్‌లో గల శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో, ఎంఐజీకాలనీలోనిబి శ్రీరామాలయంలో నిత్యపూజలతోపాటు హోమాలు, అభిషేకాలను నిర్వహించారు.



విశేష వస్త్ర, పుష్పాలంకరణతో దర్శనమిచ్చిన శ్రీనివాసుడు



సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న కళాకారులు



మహోత్సవంలో పాల్గొన్న భక్తులు



సంగీత విభావరి నిర్వహిస్తున్న ఫౌండేషన్ విద్యార్థులు

చదువులో రాణిస్తూనే తోటివారికి సహాయం చేయాలి

భెల్‌కాలనీ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): చదువులో రాణిస్తూనే సమాజంలో తోటివారికి సహాయం చేయడంతోనే విద్యకు సార్థకత చేకూరుతుందని జ్యోతి విద్యాలయ పాఠశాల కరస్పాండెంట్ అంబ్రోస్ బెక్ అన్నారు. ఇట్రాడ్ సోచ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఓల్డేజ్ హోం ఫర్ బ్లైండ్ ప్రాజెక్ట్ నిర్వహణకోసం గత దశాబ్దకాలంలో బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లో గల జ్యోతివిద్యాలయ పాఠశాల యాజమాన్యం, అంధ విద్యార్థులకు సహాయాన్ని శనివారం అందచేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ అంబ్రోస్ బెక్ మాట్లాడుతూ చిన్నతనం నుంచే విద్యార్థులు సేవ దృక్పథంతో మెలిగేలా నేర్పించాలన్నారు. దశాబ్దాకాలంగా జ్యోతి విద్యాలయ విద్యార్థుల సహకారంతో ఇట్రాడ్ సోచ్ ఫౌండేషన్‌కు సహకారం అందించడం అభినందనీయమన్నారు. ఫౌండేషన్ డైరెక్టర్ ఏవీ.ప్రశాంత్ మాట్లాడుతూ పాఠశాల పదేళ్లుగా ఫౌండేషన్‌కు సహకారం అందిస్తోందన్నారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ విద్యార్థులు నిర్వహించిన సంగీత విభావరి ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సోచ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మధుకర్‌రెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ ఉమా మహేశ్వరీ సిబ్బంది పాల్గొన్నారు.

బూత్‌స్థాయి నుంచి బీజేపీ ఎన్నికల కార్యక్రమం

గచ్చిబౌలి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రజాస్వామ్యబద్ధంగా బీజేపీ అంతర్గత వ్యవహారాలు నడిపించడానికి బూతుస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు బీజేపీ ఎన్నికల కార్యక్రమం నిర్వహిస్తుందని బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు సామరంగారెడ్డి అన్నారు. శనివారం మసీద్‌బండలోని బీజేపీ కార్యాలయంలో రంగారెడ్డిజిల్లా అర్బన్ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి సామరంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పార్టీ అధినాయకత్వం ఆదేశాల మేరకు బూతుస్థాయి నుంచి క్రియాశీలక సభ్యులుగా నమోదు చేయించాలన్నారు. రాష్ట్ర నాయకత్వం జిల్లాల అన్నింటికీ రిటర్నింగ్, సహ రిటర్నింగ్ అధికారులను నియమించడం జరిగిందని, వారితో పాటు డివిజన్లలో కూడా నియమించుకుని పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషిచేయాలని నాయకులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఇన్‌చార్జి రవికుమార్‌యాదవ్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నాగేశ్వర్‌గౌడ్, కోకన్వీనర్ మణిభూషణ్, రాష్ట్ర నాయకులు కసిరెడ్డి భాస్కరరెడ్డి, శేరిలింగంపల్లి కన్వీనర్ రాఘవేందర్‌రావు, అర్బన్‌జిల్లా ఇన్‌చార్జి సుభాష్‌చందర్, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రతి జిల్లాలో హెచ్‌సీఏ అకాడమీ : జగన్‌మోహన్ రావు



మాట్లాడుతున్న జగన్‌మోహన్ రావు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): ఉమ్మడి జిల్లాల్లో జిల్లాకి ఒకటి చొప్పన ఎక్స్‌లెన్స్ అకాడమీని నెలకొల్పుతామని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు వెల్లడించారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రతిభావంతులైన పేద క్రికెటర్లను ప్రోత్సహించేందుకు తమ కార్యవర్గం చిత్తశుద్ధితో పనిచేస్తోందని చెప్పారు. ప్రతి జిల్లాలో అకాడమీ ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నామని, ఈ విషయమై త్వరలో అపెక్స్‌లో తుది నిర్ణయం తీసుకుంటామని అన్నారు.

ఇఫ్లూ విద్యార్థికి రాయప్రోల్ శ్రీనివాస్ అవార్డు



అజయ్‌కుమార్

హైదరాబాద్ సిటీ, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): దేశంలో సృజనాత్మక ఆంగ్ల రచనల అవార్డుగా గుర్తింపు పొందిన రాయప్రోల్ శ్రీనివాస్ కవితా బహుమతి(అవార్డు)కి నగరంలోని ఇఫ్లూ పూర్వవిద్యార్థి అజయ్‌కుమార్ ఎంపికయ్యారు. మొత్తం 60 మంది రచయితలు ఈ అవార్డుకు పోటీలో నిలవగా, 23ఏళ్ల అజయ్‌కుమార్‌ను విజేతగా జ్యూరీ ప్రకటించింది. 20నుంచి 40ఏళ్లలోపు వయసున్న కవులు ఆంగ్లంలో రాసిన కవిత్వంలో నైపుణ్యాన్ని గుర్తించే ఉద్దేశ్యంతో.. నగరానికి చెందిన రాయప్రోల్ శ్రీనివాస్ లిటరరీ ట్రస్ట్ ఈ అవార్డును ప్రతియేటా అందిస్తోంది. ఈ అవార్డుకు రచయితల ఎంపిక ప్రక్రియను హైదరాబాద్ విశ్వవిద్యాలయంలోని ఆంగ్ల విభాగం నిర్వహిస్తోంది. ఈ అవార్డు ద్వారా అజయ్‌కుమార్‌కు రూ.15వేల నగదు, ప్రశంసా పత్రాన్ని త్వరలో జరగనున్న హైదరాబాద్ లిటరరీ ఫెస్టివల్‌లో అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

నేనున్నానని... మీకేం కాదని!

● వృద్ధులకు, అనాథలకు ఆశ్రయం కల్పిస్తున్న వృద్ధాశ్రమం

షాపూర్‌నగర్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): మానవ సేవే మాధవ సేవ అని నమ్మాతు వృద్ధాశ్రమాన్ని నెలకొల్పి ఎంతోమంది వృద్ధులు, అనాథలను చేరదీసి అన్ని తానై సేవలు అందిస్తున్నాడు ఓ సామాన్య వ్యక్తి. అనాథలకు అండగా ఉండాలన్న ఆలోచనతో 12 ఏళ్లుగా సేవలందిస్తున్నాడు. ఈ మెకానికల్ జీవితంలో నేటితరం వారు వయసు సహకరించని, వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల సాధక బాధలు పట్టించుకోకుండా అనాథాశ్రమాల్లో చేరుస్తున్నారు.

వృద్ధులు, అనాథల పోషణ బాధ్యతలను తీసుకొని, జీవితంలో ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొన్న వారికి ఓ కొత్త జీవితాన్ని ప్రసాదిస్తున్నారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పు గోదావరి జిల్లాకు చెందన సత్యన్నారాయణరాజు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కొంపల్లిలో ఓ భవనాన్ని అద్దెకు తీసుకొని 2013- 2014లో మాత వృద్ధాశ్రమాన్ని నెలకొల్పి ఎంతోమంది అభాగ్యులకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచాడు.


వృద్ధులతో సత్యనారాయణ రాజు

అనాథలకు అండగా నిలుస్తూ...

తప్పిపోయినవారు, పోషణ సరిగా లేనివారిని అక్కున చేర్చుకొని వృద్ధాశ్రమంలో ఆశ్రయం కల్పిస్తున్నారు. పేట్‌బషీరాబాద్, మేడ్చల్, దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇలాంటి పరిస్థితుల్లో తారసపడిన వారిని నేరుగా మాతా ఆశ్రమానికి తీసుకువచ్చి సపర్యలు చేస్తున్నారు. చిన్నపిల్లల మాదిరిగానే వీరికి సేవలు చేస్తూ, తమ పిల్లలు గుర్తు కురాకుండా ఇంట్లోనే ఉంటున్నామనే భ్రమను కలిగిస్తూ ఆహ్లాద వాతావరణంలో గడిపేలా చూసుకుంటున్నారు.

సుమారు 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఆశ్రయం కల్పిస్తున్నామని, ఎవరైనా చనిపోతే అంత్యక్రియలు కూడా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ప్రభుత్వం కానీ దాతలు కానీ సహాయ సహకారాలు అందిస్తే మరిన్ని సేవలు అందిస్తామంటున్నారు.

సేవకు గుర్తింపుగా పలు పురస్కారాలు

వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేయడమే కాకుండా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతూ వస్తున్నారు ఆయన. చెన్నై వరద బాధితులకు ఆశ్రమం తరపున దుస్తులు పంపిణీ చేశారు. దేవాలయాలు, బస్టాపుల వద్ద అనాథలకు చీరలు, దుప్పట్లను పంపిణీ చేస్తున్నారు.

భిక్షాటన చేసే వారికి అన్నదాన కార్యక్రమాలు చేపడుతూనే మరో వైపు ప్రతీ ఒక్కరూ మొక్కలు పెంచాలని, నీరు, చెట్లు లేకపోతే మానవ మనుగడే లేదని హితబోధ చేస్తూ ముందుకు సాగుతున్నారు. వీరి సేవలను గుర్తించిన స్వచ్ఛంద సంస్థలు 2014లో సేవారత్న, 2015లో ప్రతిభా పురస్కారాలు, 2017లో జాతీయ స్థాయి అవార్డులు ప్రదానం చేశాయి.

ఫోన్ చేస్తే చేయందిస్తాం

మానవతా దృక్పథంతో వృద్ధులు, అనాథలకు సేవచేయాలని, చనిపోయిన తరువాత చేసేది ఏమి లేదు. 30 ఏళ్ల క్రితం పెద్దవారంటే గౌరవ మర్యాదలుండేవి. ప్రస్తుతం మానవ విలువలు మంట కలిశాయి. వృద్ధులు, అనాథల ఆచూకి తెలిస్తే 9866757192కు ఫోన్ చేస్తే చాలు, మేము వారిని వృద్ధాశ్రమంలో చేర్చుకుంటాం.



- సత్యనారాయణరాజు,
మాత వృద్ధుల ఆశ్రమం నిర్వాహకులు

కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్లలో

ముమ్మరంగా కుటుంబ సర్వే

కుత్బుల్లాపూర్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్, గాజులరామారం జంట సర్కిళ్ల పరిధిలో కులగణన సర్వే ముమ్మరంగా సాగుతోంది. డిప్యూటీ కమిషనర్లు వడ్డేపల్లి నర్సింహ్మా, మల్లారెడ్డిల సారథ్యంలో ఈ సర్వే నిర్వహిస్తున్నారు.

మూడు రోజులపాటు ఇంటింటికి తిరిగి స్టిక్కర్లు అంటించిన ఎన్యూమరేటర్లు శనివారం సర్వే నిర్వహించారు. శనివారం సుమారుగా 14వందల ఇళ్లను సర్వే చేశారు. సర్వే సమయంలో కొందరు ఇతర రాష్ట్రాలకు చెందినవారు తాము ఇక్కడ ఆధారాలు ఇవ్వమని తమ రాష్ట్రాల్లోనే ఇస్తామని పేర్కొన్నట్టు అధికారులు తెలిపారు. కొంతమంది ఎన్యూమరేటర్లు సర్వే విధులకు హాజరు కావడానికి విముఖతగా ఉన్నట్టు తెలుస్తుంది. ఆదివారం నుంచి తిరిగి సర్వే ముమ్మరంగా సాగనుందని అధికారులు పేర్కొన్నారు.


సర్వేని పర్యవేక్షిస్తున్న డీసీ నర్సింహ


ఎన్యూమరేటర్లతో గాజులరామారం డీసీ మల్లారెడ్డి

వెలిగిన వీధిలైట్లు

దుండిగల్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): వీధి దీపాలు ఉండి ఏమి లాభం అనే శీర్షికన ఆంధ్రజ్యోతిలో శనివారం ప్రచురితమైన కథనానికి కొంపల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీహరి స్పందించారు. మున్సిపల్ పరిధిలోని నార్త్ ఎన్‌సీఎల్ కాలనీలో వారం రోజులుగా వీధిలైట్లు వెలగడం లేదని స్థానికులు అధికారులకు తెలియజేసినా పట్టించుకోకపోవడంతో పలువురు బస్తీ ప్రజలు ఆంధ్రజ్యోతి దృష్టికి తీసుకురాగా కథనాన్ని ప్రచురించింది. దీంతో అధికారులు వెలగని వీధి లైట్లను మార్చి కొత్తవి ఏర్పాటు చేశారు. సమస్యకు పరిష్కారం చూపినందుకు పలు కాలనీల వాసులు ఆంధ్రజ్యోతికి కృతజ్ఞతలు తెలిపారు.


స్తంబాలకు నూతన లైట్లను ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

ప్రభుత్వ స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేయాలి

నిజాంపేట్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): బాచుపల్లి గ్రామం, ప్రభుత్వ సర్వే నంబరు 454లో 4వందల గజాల భూమిని ఆక్రమించి, భవన నిర్మాణం కోసం అప్రోచ్ రోడ్డు లేకున్నా ప్రభుత్వ స్థలాన్ని చూపించి, అక్రమంగా అనుమతులు తెచ్చుకోవడంపై కార్పొరేషన్ బీజేపీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్‌తో కలిసి స్థలం ముందు శనివారం ఆందోళన చేపట్టారు. అనంతరం మండల కార్యాలయంలో నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని అధికారులకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ఆకుల సతీష్ కాంగ్రెస్ కార్పొరేటర్ ఆగం పాండు, ఎంబరి ఆంజనేయులు మాట్లాడుతూ బాచుపల్లిలో ఆకృతి కన్‌స్ట్రక్షన్ నిర్మాణ సంస్థ ముందు ఉన్న 4 వందల గజాల ప్రభుత్వ స్థలాన్ని అప్రోచ్ రోడ్డుగా చూపించుకొని, అనుమతులు తెచ్చుకోవడంపై గతంలోనే తాము హెచ్‌డీఏ అధికారులకు, జిల్లా కలెక్టర్‌కు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశామని అన్నారు. భవన నిర్మాణానికి ముందు, 4వ వందల గజాల ప్రభుత్వ స్థలాన్ని హెచ్‌ఎండీఏ సైట్ రిపోర్టులో చూపించి, అనుమతులు పొందిన విషయం కూడా అధికారులకు తెలిసినా, ప్రభుత్వ భూమిని అంటగట్టడానికి ఎందుకు ప్రయత్నం చేస్తున్నారని వారు ప్రశ్నించారు.కనీసం ఇప్పటికైనా అధికారులు ఆ భూమి చుట్టూ ఫెన్సింగ్ వేయడంతోపాటు, అక్రమంగా అనుమతులు పొందిన బిల్డర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఆందోళనలో శ్యామ్‌కుమార్‌రెడ్డి, అమలేశ్వరి, అరుణ్‌రావు, ఈశ్వర్‌రెడ్డి, కుమార్ గౌడ్, ముఖేష్, మురళీ, యాకూబ్, కృష్ణ మాధవరావు, బాచుపల్లి సురేష్, కాసాని ఆంజనేయులు, వెంక టేష్, గోవర్ధన్, కృష్ణ,గిరి,మనీష్, తేజా ఉన్నారు.


తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం ఇస్తున్న ఆందోళన కారులు

ఆది శైవ బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ ప్రారంభం

దుండిగల్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): ఆది శైవ బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్‌ను దుండిగల్ మున్సిపాలిటీ సారెగూడెంలో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ శనివారం ప్రారంభించారు. స్థానికుల సౌకర్యార్థం ఇలాంటి కమ్యూనిటీ హాల్ ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ఈ పారభంబోత్సవంలో మల్లంపేట కౌన్సిలర్ శంబీపూర్ కృష్ణ , సారెగూడెం స్థానిక నాయకులు శ్రీశైలం, శ్రీను, బాలరాజు, నాగార్జున, భాస్కర్, కమ్యూనిటీహాల్ కమిటీ సభ్యులు శాషయ్య, కామేశ్వర రావు, మారుతి, నాగేశ్వరరావు, కేవీఆర్ ప్రసాద్ ఉన్నారు.


తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం ఇస్తున్న ఆందోళన కారులు

సీఎం రిలీఫ్ ఫండ్‌ను అర్హులు సద్వినియోగం చేసుకోవాలి

● కూన శ్రీశైలంగౌడ్

షాపూర్‌నగర్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): సీఎం రిలీఫ్ ఫండ్‌ను అర్హులైన ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. ఆదివారం షాపూర్‌నగర్‌లోని తన నివాసంలో జరిగిన కార్యక్రమంలో అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందిన డీపీ కాలనీకి చెందిన విజయలక్ష్మికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.60 వేల చెక్కును ఆయన ఆమెకు అందజేశారు. ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం అందించిన ఐటీ శాఖామంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, శ్రీశైలంగౌడ్‌లకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.


సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందిస్తున్న శ్రీశైలంగౌడ్

ఇఫ్లూ విద్యార్థికి రాయప్రోల్ శ్రీనివాస్ అవార్డు

హైదరాబాద్ సిటీ, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): దేశంలో సృజనాత్మక ఆంగ్ల రచనల అవార్డుగా గుర్తింపు పొందిన రాయప్రోల్ శ్రీనివాస్ కవితా బహుమతి(అవార్డు)కి నగరంలోని ఇఫ్లూ పూర్వవిద్యార్థి అజయ్‌కుమార్ ఎంపికయ్యారు.

మొత్తం 60మంది రచయితలు ఈ అవార్డుకు పోటీలో నిలవగా, 23ఏళ్ల అజయ్‌కుమార్‌ను విజేతగా జ్యూరీ ప్రకటించింది. 20నుంచి 40ఏళ్లలోపు వయసున్న కవులు ఆంగ్లంలో రాసిన కవిత్వంలో నైపుణ్యాన్ని గుర్తించే ఉద్దేశ్యంతో.. నగరానికి చెందిన రాయప్రోల్ శ్రీనివాస్ లిటరరీ ట్రస్ట్ ఈ అవార్డును ప్రతియేటా అందిస్తోంది. ఈ అవార్డుకు రచయితల ఎంపిక ప్రక్రియను హైదరాబాద్ విశ్వవిద్యాలయంలోని ఆంగ్ల విభాగం నిర్వహిస్తోంది. ఈ అవార్డు ద్వారా అజయ్‌కుమార్‌కు రూ.15వేల నగదు, ప్రశంసా పత్రాన్ని త్వరలో జరగనున్న హైదరాబాద్ లిటరరీ ఫెస్టివల్‌లో అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.


అజయ్‌కుమార్

సీసీ కెమెరాలపై అవగాహన సదస్సు


పలు దేవాలయాల నిర్వాహకులతో సీసీ కెమెరాలపై అవగాహన కల్పిస్తున్న సీఐ

దుండిగల్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): బాచుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కాలనీల్లో మత ఆరాధన నాయకులతో సీసీ కెమెరాలపై బాచుపల్లి సీఐ ఉపేందర్, పోలీసులు అవగాహన కార్యక్రమాన్ని శనివారం సాయంత్రం నిర్వహించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వల్ల అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడవచ్చునని, దొంగతనాలను అరికట్టవచ్చునని ఆయన తెలిపారు. ప్రార్థనా స్థలాల్లో తప్పని సరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు.

నేడు జగద్గిరిగుట్టలో సదర్ ఉత్సవాలు

జీడిమెట్ల, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): జగద్గిరిగుట్టలో యాదవసంఘం ఆధ్వర్యంలో నేడు సదర్ ఉత్సవం జరగనున్నదని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేకే శేఖర్‌యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపీ ఈటల రాజేందర్, మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డి, యాదవకుల సభ్యులు పాల్గొంటారని తెలిపారు. ఈ సదర్ ఉత్సవాల్లో రూ.10కోట్ల హర్యానా దున్న ప్రజలకు కనువిందు చేయనున్నది.


శ్రీశైలంగౌడ్‌కు ఆహ్వానపత్రాన్ని అందజేస్తున్న యాదవ సంఘం సభ్యులు

45 రోజుల తర్వాత వీడిన మిస్టరీ

● మల్లంపేటలో మహిళ హత్య
● నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు

దుండిగల్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): మల్లంపేటలో జరిగిన మహిళ హత్య కేసులో 45 రోజుల తర్వాత ఎట్టకేలకు దుండిగల్ పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి, శనివారం రిమాండ్‌కు తరలించారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను పేట్‌బషీరాబాద్ డీసీపీ కోటిరెడ్డి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. అదిలాబాద్ జిల్లా, ఉట్నూరు గ్రామానికి చెందిన ప్రవీణ్ కుమార్ (35)ప్రైవేట్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. అక్కడే ఉంటున్న శాంతతో గత 13 సంవత్సరాల క్రితం ప్రవీణ్‌కుమార్‌కు పరిచయం ఏర్పడింది. ఆ తర్వాత 2020లో శాంత బతుకుదెరువు కోసం మల్లంపేటకు వచ్చి స్థిరపడింది. వారిద్దరి మధ్య ఉన్న పరిచయం కారణంగా ప్రవీణ్‌కుమార్ అప్పుడప్పుడు మల్లంపేటకు వచ్చి పోతుండేవాడు. ఈ క్రమంలో ఆమె రెండు మూడుసార్లు అతని వద్ద నుంచి డబ్బులు కూడా తీసుకున్నది. దీనిని ఆసరాగా చేసుకున్న మహిళ డబ్బులు కావాలని తీవ్రఒత్తిడి పెంచింది. ఆమె వేధింపులు ఎక్కువ కావడంతో ఆమెను అంతమొందించాలనే నిర్ణయానికి వచ్చాడు. ఈ క్రమంలో సెప్టెంబరు 23న మల్లంపేటలో ఆమె ఉంటున్న ఫ్లాట్‌కు ప్రవీణ్‌కుమార్ వెళ్లాడు. ఒక గంట తర్వాత ఆమెను హత్య చేసి, నేరం తన మీదకు రాకుండా ఉండేందుకు దొంగలు వచ్చి ఆమె ఒంటిపై ఉన్న బంగారాన్ని దోచుకుపోయినట్లుగా చిత్రీకరించడం కోసం ఆమె మెడలో చైన్, చెవులకు ఉన్న బంగారు ఆభరాణాలను తీసుకుని వెళ్లాపోయాడు. సీసీ కెమెరాల్లో ముఖం కనిపించకుండా జాగ్రత్త పడుతూ, మల్లంపేట నుంచి మియాపూర్ వరకు పది కిలోమీటర్ల దూరం నడుచుకుంటూ వెళ్లాడు. మృతురాలి సెల్‌ఫోన్ కూడా మియాపూర్ ప్రాం తంలో పడవేశాడు. తను మాట్లాడిన డేటాను, హతురాలి ఫోన్‌లో ఉన్న డేటాను కూడా తొలగించాడు. గతంలో రిపోర్టర్‌గా పని చేసిన అనుభవంతో ప్రతీచోట చాలా జాగ్రత్త పడ్డాడు. ఈ కేసును ఛాలెంజ్‌గా తీసుకున్న దుండిగల్ సీఐ సతీష్, డీఐ సతీష్, మేడ్చల్ ఏసీపీ శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక బృందాలతో 50 నుంచి 60 సీసీ కెమెరాలను వడ పట్టారు. చివరకు వైద్యం కోసం హైదరాబాద్ వచ్చిన నిందితుడిని చాకచక్యంగా పట్టుకొని, పూర్తి వివరాలు రాబట్టి నిందితునిపై కేసు నమోదు చేసి శనివారం రిమాండ్‌కు తరలించారు.


విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ కోటిరెడ్డి

చట్టాలపై అవగాహన.. టెక్నాలజీ నిపుణులకు మేలు

ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి


టీజీసీహెచ్‌ఈ చైర్మన్ బాలకిష్టారెడ్డికి స్వాగతం పలుకుతున్న జేఎన్‌టీయూ రిజిస్ట్రార్, రెక్టార్

హైదరాబాద్ సిటీ, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): సాంకేతిక నిపుణులకు చట్టాలపై అవగాహన ఎంతో ఉపయోగపడుతుందని ఉన్నత విద్యామండలి చైర్మన్ బాలకిష్టారెడ్డి అన్నారు. జేఎన్‌టీయూలో 3 రోజుల పాటు నిర్వహించిన 'ఇండస్ట్రీ ఇంజనీరింగ్ అండ్ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్ సదస్సు ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. టెక్నాలజీ సహకారంతో ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్‌ను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. టెక్నాలజీకి సంబంధించి ప్రపంచ వేదికపై భారతదేశం బలమైన స్థానంలో నిలిచిందని, యువత సముద్ర పరిశోధన నుంచి అంతరిక్ష పరిశోధన వరకు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. ఈ తరహా సదస్సులు విద్యార్థుల అభివృద్ధికి విలువైన అవకాశాలు కల్పిస్తాయన్నారు. వివిధ ఇంజనీరింగ్ విభాగాల్లో విశేష కృషిచేసిన ఆచార్యులకు పురస్కారాలు అందజేశారు. వర్సిటీ రెక్టార్ విజయకుమార్ రెడ్డికి డిస్టింగ్విష్ రీసెర్చర్ అవార్డును, డిజైన్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్‌లో ప్రత్యేక పరిశోధనకు డాక్టర్ సురేశ్‌కుమార్‌కు అవార్డును ప్రదానం చేశారు. కార్యక్రమంలో యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు పాల్గొన్నారు. అంతకుముందు ఉన్నత విద్యామండలి చైర్మన్ హోదాలో తొలిసారి జేఎన్‌టీయూకు వచ్చిన బాలకిష్టారెడ్డికి యూనివర్సిటీ రెక్టార్ విజయకుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు సాదరంగా స్వాగతం పలికారు. ఆపై వర్సిటీ డైరెక్టర్లతో సమావేశమైన చైర్మన్ బాలకిష్టారెడ్డి మాట్లాడుతూ... విశ్వవిద్యాలయాల అభివృద్ధికి ఉన్నత విద్యామండలి నుంచి అవసరమైన సహకారాన్ని సంపూర్ణంగా అందజేస్తామన్నారు.

జాతీయ న్యాయ దినోత్సవంపై అవగాహన

షాపూర్‌నగర్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): జాతీయ న్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సూరారం డివిజన్ షాపూర్‌నగర్ శారద విద్యాభవన హైస్కూల్లో రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ పారా లీగల్ , వాలంటీర్, సామాజిక కార్యకర్త మధుబాబు చిక్‌లె మాట్లాడుతూ దేశంలో ప్రతీ సంవత్సరం సుమారు 2 లక్షల 50 వేల మంది రోడ్డు ప్రమాదంలో చనిపోతున్నారన్నారు. అందుకే పిల్లలకు బాల్యదశలోనే రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తే బాధ్యతాయుతమైన భావి పౌరులుగా ఎదుగుతారన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ భూపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మధుబాబు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

షాపూర్‌నగర్ , నవంబరు 9(ఆంధ్రజ్యోతి): షాపూర్‌నగర్ విద్యుత్ సబ్-స్టేషన్ పరిధిలో ఆదివారం 11కేవీ హెట్రోఫీడర్, జీడిమెట్ల ఎస్‌ఎస్ ఫీడర్లు మరమ్మతుల కారణంగా ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30గంటల నుంచి 4.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండద న్నారు. అలాగే జీడిమెట్ల ఇండస్ట్రియల్ ఏరియా ఫేజ్-3లో చెట్లు తొలగించే కార్యక్రమం ఉంటుందని, విద్యుత్ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఏఈ కృష్ణ కోరారు.

సీపీఎం 3వ మహాసభను జయప్రదం చేయాలి

షాపూర్‌నగర్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): డిసెంబర్ 7, 8 తేదీల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ప్రగతినగర్‌లో జరిగే సీపీఎం మేడ్చల్ జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం సూరారం డివిజన్ షాపూర్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ, విరాళాలను సేకరించారు. పార్టీ మండల కార్యదరి కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎంపిక చేసిన ప్రతినిధులు, ఆహ్వానితులు, పరిశీలకులు కాష నాయకులతో కలిపి 350 మంది పాల్గొంటారన్నారు. జిల్లా వ్యాప్తంగా పార్టీ ఆధ్వర్యంలో పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, రేషన్‌కార్డులు, పెన్షన్లు మంజూరు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. కార్మికులకు కనీస వేతనాలు, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న వారికి సామాజిక భద్రతత కల్పించి, సంక్షేమపథకాలు అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పీ.అంజయ్య, ఇ.దేవదానం, రాహుల స్వాతి, దుర్గానాయక్, యాదవరెడ్డి, ప్రవీ ణ్, సద్దాం, చాంద్‌పాషా, శేఖర్‌గౌడ్, ఆలీ తదితరులు పాల్గొన్నారు.



షాపూర్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న సీపీఎం నాయకులు